క్లుప్తంగా

పోలీస్ స్టేషన్ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న సీఐ సైదారావ్

దస్తురాబాద్: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఖానాపూర్ సీఐ సైదారావ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై యాసిర్ ఆరాఫత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

కుంటాల: మండలంలోని వెంకూర్ శివారులో కుంటాలకు చెందిన గాజుల గోపీచంద్ గేదె విద్యుత్‌షాక్‌తో మృతి చెందింది. రోజు మాదిరిగానే శనివారం ఉదయం పశువుల కాపరి వెంకూర్ శివారుకు గేదెలను మేత కోసం తోలుకెళ్లాడు. కోమటి గజేందర్ చేనులో ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు మేస్తుండగా తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ.లక్ష వరకు ఉంటుందని.. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

ఈజీఎస్ పనులపై సమీక్ష



మాట్లాడుతున్న ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి

భైంసారూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఈజీఎస్ పనులపై ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ఈజీఎస్ పనులకు హాజరవుతున్న కూలీల వివరాలు, పని ప్రదేశంలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. సమావేశంలో ఏపీఓ శివలింగం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో పనులు వేగవంతం చేయాలి

కుంటాల: మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో అబ్దుల్ రహీం పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు మూత్రశాలల నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యను బట్టి పనులు ఎంపిక చేయాలని సూచించారు. సమావేశంలో పీఆర్ డీఈ సురేశ్, ఎంఈవో ముత్యం, ఏపీఎం అశోక్, సీసీలు పెంటన్న, యూసుఫ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో ఈసీసీఈ డే

లోకేశ్వరం: మండలంలోని బామ్ని(కే) అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఈసీసీఈ డే (ఎర్లీ చైల్డ్ హుడ్‌కేర్ అండ్ ఎడ్యుకేషన్)ను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మీ నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మేధో వికాసం, భాష నేర్చుకునే పద్ధతులు, బడికి సంసిద్ధత వంటి అంశాలపై పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఫర్హాణ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



వేడుకల్లో పాల్గొన్న సంఘ సభ్యులు

కుంటాల: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మగ్గిడి దిగంబర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెంకూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ సర్పంచ్ మగ్గిడి శృతి, సంఘ సభ్యులు అశోక్, గణేశ్, రాములు, సాయన్న, నారాయణ, సుధాకర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

'మే' డే కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మామడ: మండలంలోని న్యూసాంగ్వీలో శనివారం ఐఎఫ్‌టీయూ నాయకులు మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి రాజన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమేష్, గురుచరణ్, వసంత, జనార్దన్, లక్ష్మి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన రోడ్లతో అవస్థలు..!

- 9వ వార్డులో శిథిలావస్థలో డ్రెయినేజీలు
- భగీరథ పైపులైన్ తవ్వకాలతో సీసీ రోడ్లపై గుంతలు
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు



రాళ్లు తేలి ప్రమాదకరంగా భవానీ కూడలి



పులేనగర్ డ్రెయినేజీలో విరిగిపడిన సీసీ దిమ్మె

భైంసాటౌన్: పట్టణంలోని తొమ్మిదోవార్డు ప్రజలు అధ్వాన రోడ్లతో అవస్థలు పడుతున్నారు. శిథిలావస్థకు చేరిన డ్రెయినేజీల్లో మురుగు నీటి ప్రవాహం ముందుకెళ్లడం లేదు. మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సకాలంలో పూడిక తీయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు వృద్ధి చెంది పందులు సంచరిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక భగీరథ పైప్‌లైన్ కోసం చేపట్టిన తవ్వకాలతో సీసీ రోడ్లు ధ్వంసమయ్యాయి. తవ్విన గుంతలను పూడ్చకపోవడంతో సీసీరోడ్లు కంకర తేలి అధ్వానంగా మారాయి.

రాకపోకలకు ఇబ్బందులు..

ప్రధానంగా ఐబీ కూడలి నుంచి పులేనగర్ మీదుగా ఆర్టీసీ డిపోకు వెళ్లే దారిలో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఐబీ కూడలి నుంచి సుభద్ర వాటిక శిశుమందిర్ వరకు రోడ్డు కంకర తేలింది. ఐబీ కూడలి నుంచి వినాయక్‌నగర్ వెళ్లే రోడ్డు, వినాయక్‌నగర్ నుంచి భగత్‌సింగ్ చౌక్‌కు వెళ్లే రోడ్డు కొద్దిరోజులకే కంకర తేలింది. మూడు రోడ్ల కూడలిగా ఉన్న ఐబీ కూడలి ఇరుకుగా ఉండడంతో స్కూలు బస్సులు, కార్లు, అంబులెన్స్ వంటి వాహనాల రాకపోకల సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడుతోంది.

పాత కాలనీలైన పులేనగర్, రాంనగర్‌లో అంతర్గత సీసీ రోడ్లు సైతం దెబ్బతిన్నాయి.

శిథిలావస్థలో డ్రెయినేజీలు...

తొమ్మిదోవార్డులో పులేనగర్, రాంనగర్, వినాయక్‌నగర్ కాలనీలు ఉండగా, వీటిలో రాంనగర్, పులేనగర్ పాత కాలనీలు. ఈ రెండు కాలనీల్లో ఇరుకు రోడ్లతోపాటు కాలనీ ఏర్పడిన నాటి డ్రెయినేజీలే ఇప్పటికీ ఉన్నాయి. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద కొన్ని చోట్ల డ్రెయినేజీ పనులు చేపట్టినా.. కొన్ని చోట్ల డ్రెయినేజీలు శిథిలమయ్యాయి. సీసీ దిమ్మెలు డ్రెయినేజీల్లోనే పడి మురుగునీటి ప్రవాహానికి అడ్డుగా మారాయి.

ఐబీ కూడలి నుంచి ఆర్టీసీ డిపో వరకు రోడ్డుకు ఒకవైపు డ్రెయినేజీ లేక వర్షాకాలంలో వరద రోడ్డుపైనే పారుతోంది. మిషన్ భగీరథతో తాగునీటికి ఇబ్బంది లేకున్నా.. నీటిని సకాలంలో సరఫరా చేపట్టకపోవడంతో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. దెబ్బతిన్న రోడ్లు, డ్రెయినేజీల స్థానంలో కొత్తవి నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



పులేనగర్‌లో సీసీ రోడ్డుపై పారుతున్న మురుగు



కంకర తేలిన వినాయక్‌నగర్ రోడ్డు

పూడిక తీయక దుర్గంధం

పులేనగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు కంకర తేలి గుంతలతో అధ్వానంగా మారింది. వర్షాకాలంలో వరద రోడ్డుపైనే పారుతుంది. డ్రెయినేజీల్లో పూడిక తీయకపోవడంతో దుర్గంధం వస్తోంది. సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలి.

– వాగ్మారె విఠల్, పులేనగర్

కనీసం పార్కు లేదు

వార్డు పరిధిలో కాలనీవాసులకు ఆహ్లాదం పంచేందుకు కనీసం పార్కు లేదు. దెబ్బతిన్న రోడ్లపై రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. గుంతల రోడ్లపై ప్రయాణంతో నడుం నొప్పి వస్తోంది. సీసీ డ్రెయినేజీలు కూడా దెబ్బతిన్నాయి.

– బి.పండరి, రాంనగర్

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాస్తారోకో

- ముథోల్ సీఐ హామీతో విరమించిన దళిత సంఘాల నాయకులు



దాడి విషయాన్ని సీఐకి వివరిస్తున్న మహిళ



రాస్తారోకో చేస్తున్న మహిళలు, దళిత సంఘాల నాయకులు

తానూరు: దళిత మహిళలపై దాడి చేసిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని శనివారం మండలంలోని బోల్సా గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. బోల్సాలో శుక్రవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఉత్సవ ర్యాలీ నిర్వహిస్తుండగా కొందరు యువకులు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఎందుకు నినాదాలు చేస్తున్నారని దళిత మహిళలు ప్రశ్నించడంతో సదరు యువకులు దాడికి దిగారు. అక్కడి నుంచి మహిళలు వెళ్లిపోయి పోలీసులకు సమాచారమిచ్చారు. ఉత్సవ ర్యాలీని అడ్డుకున్న యువకులపై పోలీసులు చర్యలు తీసుకోకపోవడంతో శనివారం బోల్సా బస్టాండ్ వద్ద భైంసా–తానూరు రహదారిపై రాస్తారోకో చేశారు. ఎస్సై వెళ్లి వారిని సముదాయించినా నిరసన విరమించలేదు.

సీఐ హామీతో..

ముథోల్ సీఐ మల్లేశ్ వెళ్లి దళిత సంఘాల నాయకులతో మాట్లాడి ఘటన వివరాలను తెలుసుకున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో దళిత సంఘాల నాయకులు ధర్నా విరమించారు. గంటన్నరపాటు సాగిన రాస్తారోకోతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఘటనకు సంబంధించి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి సుగుణను గెలిపించుకుందాం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



కడెంలో అంబలి కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

కడెం: ఆదిలాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో హరిత రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సత్తు మల్లేశ్‌తో కలిసి కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు వాజీద్‌ఖాన్, భూషణ్, సలీం, భూమేశ్, రాజేశ్వర్‌రెడ్డి, రమేశ్, వెంకటేశ్, సత్యంచారి, రాజలింగం, తదితరులున్నారు. మండలంలోని నచ్చన్ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న ఆధ్వర్యంలో కడెంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఖానాపూర్: బీఆర్ఎస్, బీజేపీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణను గెలిపించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్, పెంబి మండలాలకు చెందిన పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేసి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, పార్టీ మైనార్టీ విభాగం జిల్లా ఇన్‌చార్జి జునెద్ మెమెన్, వైస్ చైర్మన్ కావలి సంతోశ్, పార్టీ మండల కార్యదర్శి షబ్బీర్‌పాషా, పట్టణాధ్యక్షుడు నిమ్మల రమేశ్, యూసుఫ్‌ఖాన్, సలీంఖాన్, షౌకత్‌పాషా, మీర్జాబేగ్, సత్యనారాయణ, శేషాద్రి తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



సోన్: గంజాల్‌లో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ పథకాలను వివరిస్తున్న నాయకులు

సోన్: మండలంలోని గంజాల్, జాఫ్రాపూర్ గ్రామాల్లో శనివారం పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ మేనిఫెస్టో వివరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి.. నాయకులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాజనర్సింహారెడ్డి, మోహినొద్దీన్, లక్ష్మీ, వాసవి, భూమారెడ్డి, భాస్కర్‌రెడ్డి, లింగం, రమణ, ఫక్రుద్దీన్, రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలువురి చేరిక

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన కటిక మారుతి, ఎడ్ల రాజేందర్ శనివారం కాంగ్రెస్‌లో చేరారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఆదిలాబాద్ పార్లమెంట్ మైనార్టీ విభాగం ఇన్‌చార్జి జునెద్ మెమెన్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో షబ్బీర్ పాషా, రమేశ్, సత్యం, సలీంఖాన్, గంగాధర్, లక్ష్మపతి, సత్యనారాయణ, వెంకటప్పయ్య, రాజేశ్వర్, శ్రీహరి, షౌకత్‌పాషా, సచిన్, మహేశ్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని పిప్రిలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రత్నాకర్‌రావు, సాయారెడ్డి, సుధీర్‌రెడ్డి, అనిల్, సాయన్న, చిన్నయ్య ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన తహసీల్దార్

దస్తురాబాద్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న 20 పోలింగ్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన బీఎల్‌వోలతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు ఇబ్బంది కల్గకుండా ప్రతి కేంద్రంలో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట ఆర్ఐ గంగన్న, ఆయా గ్రామాల బీఎల్‌వోలు తదితరులు ఉన్నారు.

పూర్వవిద్యార్థికి సన్మానం

ముథోల్: మండల కేంద్రంలోని రవీంద్ర పాఠశాలలో పదో తరగతి చదివిన రాజేంద్రప్రసాద్ ఇటీవల ఇంటర్ మొదటి సంవత్సరంలో 467 మార్కులు సాధించి రాష్ట్రంలోనే రెండోస్థానంలో నిలిచాడు. శనివారం పాఠశాలలో పూర్వవిద్యార్థిని యాజమాన్యం అభినందించి ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, చైర్మన్ భీంరావుదేశాయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



సాయం అందిస్తున్న మిత్రులు

దస్తురాబాద్: మండల కేంద్రానికి చెందిన రామగిరి లక్ష్మీనర్సయ్య ఇటీవల వడదెబ్బతో మృతి చెందాడు. 1978–79లో దస్తురాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో లక్ష్మీనర్సయ్యతో కలిసి పదోతరగతి చదివిన మిత్రులు రూ.12వేలను జమ చేసి శనివారం బాధిత కుటుంబసభ్యులకు అందించారు. కార్యక్రమంలో రాజన్న, వేణు, నర్సయ్య, శ్రీనివాస్, ప్రభుదాస్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ తీగలు సరిచేసిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

కుంటాల మండలంలోని ఆయా గ్రామాల్లో వ్యవసాయ భూముల వద్ద చేతికి అందేలా ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలపై ఈనెల 27న 'సాక్షి'లో వేలాడుతున్న మృత్యుపాశాలు అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన విద్యుత్ ఏఈ శివప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది కుంటాల, ఓలా శివారు ప్రాంతాల్లో శనివారం మరమ్మతులు చేశారు. విద్యుత్ తీగలు, స్తంభాలను సరిచేయడంపై రైతులు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

– కుంటాల



ఓలాలో తీగలు సరిచేస్తున్న సిబ్బంది

బాధిత కుటుంబాలకు పరామర్శ



గంజాల్‌లో గంగయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు

సోన్: మండలంలోని గంజాల్ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో పోలెపు గంగయ్య, రోడ్డు ప్రమాదంలో దేశెట్టి చిన్నగంగయ్య మృతి చెందారు. శనివారం బాధిత కుటుంబాలను బీజేపీ నాయకులు వి.సత్యనారాయణగౌడ్ పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో బర్ల హరీశ్‌రెడ్డి, సందుగారి నవీన్, నర్సయ్య, గంగయ్య, నాగరాజు, సాగర్, ముత్యం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

తానూరు: మండల కేంద్రానికి చెందిన దొంతులొడ్ పోశెట్టి ఇటీవల ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబసభ్యులను శనివారం ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట బీజేపీ మండలాధ్యక్షుడు వై.చిన్నారెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, శివాజీపటేల్ తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం



మునిపెల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



కుభీర్: కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

లక్ష్మణచాంద: మండలంలోని మునిపెల్లిలో శనివారం పని ప్రదేశం వద్ద బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం గ్రామంలోకి వెళ్లి బీజేపీ అభ్యర్థి నగేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కమల్‌కోట వెంకట్‌రెడ్డి, మహిళా మోర్చా నాయకులు మెరుగు స్వప్న, వినోద్, బాలయ్య, దేవేంద్ర తదితరులు ఉన్నారు.

కుభీర్: మండలంలోని శివుని గ్రామంలో 49వ బూత్‌లో శనివారం బీజేపీ కిసాన్‌సెల్ మండలాధ్యక్షుడు మోతీరాం, బూత్ అధ్యక్షులు సాయినాథ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం పని ప్రదేశం వద్దకు వెళ్లి ఉపాధి కూలీలతో మాట్లాడారు.

కిష్టాపూర్‌లో..

లోకేశ్వరం: ఆదిలాబాద్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ముథోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని కిష్టాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మోదీ క్యాలెండర్, కరపత్రాలను పంపిణీ చేశారు. శ్రీకాంత్‌గౌడ్, సాయికుమార్, శ్రీధర్, గణేశ్, నవీన్, అనిల్‌గౌడ్ ఉన్నారు.

గ్రామాల్లో ఓటరు చీటీల పంపిణీ



ఖానాపూర్: పంపిణీని పరిశీలిస్తున్న అధికారి

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లె, పాతఎల్లాపూర్ గ్రామాల్లో శనివారం సెక్టోరల్ అధికారి చిక్యాల రత్నాకర్‌రావు పర్యటించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లోని 187, 188, 189, 190, 191వ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటర్ చీటీల పంపిణీని పరిశీలించారు. ఈసందర్భంగా బీఎల్‌వోలకు సూచనలు చేశారు.

కుంటాల మండలంలో..

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఎల్‌వోలు శనివారం ఇంటింటా పోల్ స్లిప్పులు(ఓటరు చీటీలు)ను పంపిణీ చేశారు. లోకసభ ఎన్నికల్లో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కుంటాల నోడల్ అధికారి ఎజాజ్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



నిర్మల్‌లో జెండా ఆవిష్కరించిన నాయకులు



ముథోల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న శ్యాంసుందర్

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని కొండాపూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో కేసీఆర్ పాత్ర కీలకమైనదని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, నాయకులు భూషణ్‌రెడ్డి, నజీరుద్దీన్, లక్ష్మణచారి తదితరులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలో శనివారం బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సంజయ్‌గాంధీ మార్కెట్‌లో పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో విలాస్ గాదేవార్, రమాదేవి, కిరణ్, తదితరులు ఉన్నారు.

ముథోల్: ఆదిలాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించుకుందామని ఉమ్మడి జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ అన్నారు. శనివారం ముథోల్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభించారు. బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని పార్టీ జెండా ఎగురవేసి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో సక్కు గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బండారి గంగాధర్, మాజీ సర్పంచ్‌లు పోశెట్టి, అశోక్, దిగంబర్, పలువురు నాయకులు విఠల్, షబ్బీర్, గణపతి తదితరులు పాల్గొన్నారు.